# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 168
పేజీలు : 08 | వెల: రూ.5/-

మంగళవారం
ఏప్రిల్ 01, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




7లో..

## ప్రబల శక్తి.. కర్నాటి వరుణ్ రెడ్డి

- పనికే మొదటి ప్రాధాన్యం
- మెరుగైన విద్యుత్ సరఫరానే లక్ష్యం
- లక్ష్యాల సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు
- సేవలకు గుర్తింపుగా వరించిన అవార్డులు



# డయాగ్నొస్టిక్స్ దందా

### కనిపించని పాథలాజిస్ట్, రేడియాలజిస్ట్

- వారి సర్టిఫికెట్లతో ల్యాబ్ టెక్నీషియన్లే పరీక్షలు
- ఇష్టారీతిగా టెస్టులు, రిపోర్టులు
- రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఎస్వీ డయాగ్నస్టిక్ సెంటర్
- డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం

అది పేరుకు ఎస్వీ డయాగ్నస్టిక్ సెంటర్. ఉన్నది వరంగల్ జిల్లా కేంద్రం జేపీఎన్ రోడ్డులోని మండి బజార్ లో. అక్కడ జరుగుతున్నవన్నీ ఫేక్ వైద్య పరీక్షలే అంటూ నెక్కొండ మండలంలోని సూరిపెల్లి గ్రామానికి చెందిన కొయ్యడ అరుణ్ మధు ఆరోపించారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు. అక్కడ పరీక్షలు నిర్వహించేందుకు పాథలాజిస్ట్, రేడియాలజిస్ట్ ఎవ్వరూ లేకుండానే ఇష్టారీతిగా టెస్టులు చేస్తూ రిపోర్టులు ఇస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయినప్పటికీ పేరు గడించిన వైద్య పరీక్షలు నిర్వహించే డాక్టర్ల సర్టిఫికెట్ల కాపీలు మాత్రం అక్కడి గోడలకు వేలాడుతూ దర్శనమిస్తున్నాయన్నారు. వాటిని చూపిస్తూ డయాగ్నస్టిక్ సెంటర్ యాజమాన్యం దందాలకు పాల్పడుతోందంటూ విమర్శించారు. తప్పడు రిపోర్టులు ఇస్తూ రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారంటూ దుయ్యబట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండానే ల్యాబ్ టెక్నీషియన్లే పరీక్షలు నిర్వహిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారని ఆరోపించారు. రోగులను, ప్రభుత్వాన్ని తప్పదోవ పట్టిస్తున్న ఎస్వీ డయాగ్నస్టిక్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారు.

- వరంగల్ వాయిస్, వరంగల్




వివరాలు2లో..



8లో..

## సార్.. మా గోస తీర్చండి లేదంటే చావే శరణ్యం

- ఇసుక పాలసీతో ఇబ్బందులు పడుతున్నాం
- రోడ్డెక్కిన బాధిత కుటుంబాలు



8లో..

## సీపీ ఆకస్మిక తనిఖీ

- పలు పోలీస్ స్టేషన్ల సందర్శన
- ఉద్యోగుల పని తీరుపై ఆరా



2లో..

## 3 న శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీ రాక

4 న ప్రత్యేక పూజలు, హోమం



2లో..

## ముంద్రాతి సమ్మయ్యకు ఘన సన్మానం






# డయాగ్నొస్టిక్స్ దందా

- కనిపించని పాథలాజిస్ట్, రేడియాలజిస్ట్
- వారి సర్టిఫికెట్లతో ల్యాబ్ టెక్నీషియన్లే పరీక్షలు
- ఇష్టాతిరీతిగా టెస్టులు, రిపోర్టులు
- రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఎస్వీ డయాగ్నస్టిక్ సెంటర్
- డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం


**వరంగల్ వాయిస్, వరంగల్ :** మండి బజార్ లోని ఎస్వీ డయాగ్నస్టిక్ సెంటర్ లో పాథలాజిస్ట్, రేడియాలజిస్ట్ లేకుండానే వివిధ పరీక్షలు నిర్వహిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని నెక్కొండ మండలంలోని సూరిపెల్లి గ్రామానికి చెందిన కొయ్యడ అరుణ్ మధు వరంగల్ డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేశారు. అది ల్యాబ్ కాదు ప్రాణాలను హరించే మృత్యు కుహరాలంటూ ఆరోపించారు. కేవలం ఇద్దరు, ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లే అన్ని రకాల టెస్టులు చేస్తూ రిపోర్టులు ఇస్తున్నారన్నారు. ఈ విషయంలో జిల్లా వైద్య అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీని కాపీని వరంగల్ లోని కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వరంగల్ జిల్లా కలెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ సంచాలకులు, రాష్ట్ర వైద్య విద్యా శాఖ సంచాలకులకు అందజేశారు.

### రిపోర్టుల్లో ప్రముఖ వైద్యుడి పేరు..

వారు ఇస్తున్న రిపోర్టుల్లో మాత్రం డాక్టర్ కిషన్, ఎండి పాథలాజిస్ట్ అంటూ పేర్కొంటున్నా అందులో నిజం లేదంటూ డీఎంహెచ్ఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. డాక్టర్ కిషన్ నర్సంపేటలోని మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అదే విధంగా రేడియాలజిస్ట్ డాక్టర్ ఎం.జనార్ధన్ పేరును కూడా ఎస్వీ డయాగ్నస్టిక్ సెంటర్ యాజమాన్యం వాడుకొంటుందని ఆరోపించారు. వీరు ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేట్ గా విధులు ఎలా నిర్వహిస్తారని పేర్కొన్నారు. వారు గత మూడు నెలలుగా ఇక్కడికి వచ్చింది లేదని పేర్కొన్నారు. అవసరమైతే సీసీ పుటేజీలు చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

### చర్యలు తీసుకోవాలి..

ఎలాంటి డాక్టర్లు లేకుండానే వారి సర్టిఫికెట్లు ఉపయోగించుకుంటూ రోగులను తప్పుదోవ పట్టిస్తున్న ఎస్వీ డయాగ్నస్టిక్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు



తీసుకోవలని డీఎంహెచ్ఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఫేక్ డయాగ్నొస్టిక్స్ పై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో ఇలాంటి ఫేక్ డయాగ్నొస్టిక్స్ లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని ఆరోపించారు. వీరిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.





# ఆహార భద్రతకు పెద్దపీట

- పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ పరిధిలోని 5 వ డివిజన్ రెడ్డి కాలని, 57 వ డివిజన్ గోకుల్ నగర్ లో సన్న బియ్యాన్ని ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతోందన్ని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేస్తోందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధనవంతులు తినే సన్న బియ్యం ఇకపై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, కాజీపేట తహసిల్దార్ భావ్సింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, డీలర్ మహేష్, బంక సంపత్ యాదవ్, అనిత తదితరలు పాల్గొన్నారు.

### 62వ డివిజన్ లో..

మంగళవారం హనుమకొండలోని 62వ డివిజన్ సోమిడి కార్పొరేటర్ జక్కుల రవీందర్, 63 వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలితో కలిసి సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణి చేశారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందన్నారు. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, మహమ్మద్ అంకుష్, సయ్యద్ రజాలి, బైరబోయిన రమేష్, క్రాంతి భరత్, జక్కుల నవీన్, జయ రావు, బుర్ర బాబు రావు, కాజీపేట తహసిల్దార్ భావ్సింగ్ పాల్గొన్నారు.

# 3 న శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీ రాక

**4 న ప్రత్యేక పూజలు, హోమం**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** అవధూత దత్త పీఠం ఉత్తరాది పతి పరమహంస పరి వ్రజాకాచార్య వర్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీ ఈ నెల 3 న సాయంత్రం ములుగు రోడ్డులోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రానికి విచేస్తున్నారని శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞాన బోధ సభాట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు మంగళవారం దత్త క్షేత్రంలో తెలిపారు. వరంగల్ నగరంలోని శివనగర్ ప్రాంతంలో గల శ్రీ రామాలయం ప్రతిష్ట జరిగి 12 సంవత్సరాలు పూర్తి కాగా 4 వ తేదీ శుక్రవారం ఉదయం రామాలయంలో కుంభభిషేకం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అదే రోజు సాయంత్రం ములుగు రోడ్డులోని దత్త క్షేత్రంలో లోక కల్యాణార్థం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నక్షత్ర యుక్త నవ గ్రహ మహ యాగం ప్రజలకు శుభాలు జరిగేలా ప్రత్యేక పూజ, హోమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. హోమం తర్వాత శ్రీ స్వామీజీ చేతులమీదుగా పూర్ణహుతి నిర్వహిస్తారన్నారు. ఈ ఏడాది రాసులు వాటి ఫలాలు స్వామీజీ తెలుపుతారని అందరికి మహ దర్శనం ఉంటుందన్నారు. అనంతరం అందరికి ప్రసాదం వితరణ జరుగుతుందని వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొదటి సారిగా నిర్వహిస్తున్న హోమంలో పాల్గొనాలని వైవీ వామన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కంటెమ్ లక్ష్మినారాయణ, ప్రొఫెసర్ కె.శివ రామ కృష్ణ ప్రసాద్, చకిలం ఏకంబరం, కేతిరెడ్డి విజేందర్ రెడ్డి, తోట శివకుమార్, నిమ్మల యుగేందర్ రావు, వడిచర్ల శ్రీనివాస్, జూలూరు శ్రీనివాస్ రావు, వడ్డే రవీందర్, డాక్టర్ వద్దిరాజు శర్వాణి, కర్రు ఓంప్రకాష్, కొక్కుల రాజేంద్రప్రసాద్, మెడిశెట్టి కుమారస్వామితో పాటు మాతృ మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ముండ్రాతి సమ్మయ్యకు ఘన సన్మానం

**వరంగల్ వాయిస్, హన్మకొండ :** అందరివాడుగా గుర్తింపు పొందిన ఉద్యోగుల భవిష్య నిధి (పీఎఫ్) ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీసర్ ముండ్రాతి సమ్మయ్యను వరంగల్ వాయిస్ యాజమాన్యం మంగళవారం ఘనంగా సన్మానించింది. శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు ఆయన చేసిన సేవలను స్లాగించారు. మూడున్నర దశాబ్దాలు విశిష్ట సేవలు అందించిన ఆయన 2025 మార్చి 31న ఒంగోలు జిల్లా పీఎఫ్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందారు. అందరితో చెలిమి చేస్తూనే.. ఉద్యోగపరంగా నిదానమే ప్రధానమంటూ ఆయన ముందుకెళ్లారు. పద్మశాలి ముద్దుబిడ్డగా పీఎఫ్ కార్యాలయంలో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. మిగిలిన శేష జీవితం



మధురాంతకం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, నెట్వర్క్ ఇంచార్జ్ సామల సూర్యప్రకాష్, డెస్క్ ఇంచార్జి గోలి రవి, హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సిద్దోజు రాకేష్, మిత్రుడు ముండ్రాతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బాటలో రేవంత్ రెడ్డి ప్రయాణం

■ రాచర్ల బాలరాజు



**వరంగల్ వాయిస్, వరంగల్:** రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజా అనుకూల విధానాలను అమలు చేయాల్సిన ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను అనుసరిస్తున్నదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు ఆరోపించారు. గత రెండు రోజుల క్రితం, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. భూముల రక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న ఉద్యమంపై, రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్బంధాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన మండిపడ్డారు. అంతేకాక, కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు నైజాం నిరంకుశ నవాబుగా పాలించిన తరవాత, ఇప్పుడు ఆదేశాలపై వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో రైతులు తమ భూములను కాపాడుకునే కోసం ఆందోళన చేస్తే, వారిపై అక్రమ కేసులు పెట్టి చిత్రహింసలు చేసిన విషయం గుర్తుచేశారు. గతంలో కాంగ్రెస్ నాయకులు దీనిని ఖండించి, రైతుల పోరాటానికి మద్దతు తెలిపారు. ప్రస్తుతం, రేవంత్ రెడ్డి ప్రభుత్వం లగచర్ల రైతులు, హెచ్ సీయూ విద్యార్థులపై నిర్బంధాన్ని, అణచివేతను ప్రయోగిస్తున్నారని ఆయన విమర్శించారు. విద్యార్థుల పోరాటానికి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు మద్దతు ఇవ్వడానికి ముందుగానే, ప్రభుత్వం అక్కడ నిషేధ ఆంక్షలు విధించిందని చెప్పారు. హెచ్ సీయూ ఒక కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న యూనివర్సిటీ కావడంతో, గవర్నర్ ఇప్పటికైనా జోక్యం చేసుకుని, భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన దాడిని ప్రజాస్వామికవాదులు, మేధావులు తప్పనిసరిగా ఖండించాలని ఆయన కోరారు.

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం



**వరంగల్ వాయిస్, దామెర :** పేదల కడుపు నింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. రేషన్ డీలర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రేషన్ షాపు అంటే కేవలం బియ్యం షాపు మాత్రమే అనే నానుడి ఉండేదని, కానీ తాము కుటుంబానికి అవసరమైన పలురకాల వస్తువులు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినప్పటికీ, గడిచిన 10 ఏళ్లలో విధ్వంసం సృష్టించినప్పటికీ అన్నింటినీ అధిగమించి రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భిక్షపతి, జిల్లా నాయకుడు బిల్లా రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, జక్కుల రవీందర్, జన్ను స్వప్న రామచందర్, మండల యూత్ అధ్యక్షుడు సుధాకర్, పోలేపాక ప్రశాంత్, వెంకటేష్, కొంకనపు భద్రయ్య, పోలపాక క్రాంతి, దుప్పటి స్వామి, ధోయిపాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం ఇస్తున్నది మోడీనే

### బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్:** మండలంలోని ప్రతి పేదవాడికి ఆహారం అందించాలన్న ఉద్దేశంతో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ద్వారా, ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేయబడుతోంది. ఇందులో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం, 1 కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ సందర్భంగా, పెంచికలపేట గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది. కరోనా సమయంలో, 2020 నుంచి 2028 వరకు కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో ప్రతి వ్యక్తికి 5 కిలోలు ఉచితంగా అందించనున్నట్లు ప్రకటించింది. అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వ్యక్తికి 1 కిలో బియ్యం ఇస్తూ మొత్తం 6 కిలోలు అందిస్తుందని ప్రచారం చేస్తున్నది. ఈ విషయాన్ని ప్రజలకు చేరవేసే లక్ష్యంతో, రేషన్ షాప్ వద్ద నరేంద్రమోదీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయబడింది. ప్రతి రేషన్ షాప్ డీలర్లతో, వారు వారి షాపుల వద్ద నరేంద్ర మోడీ ఫొటోను పెట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, అల్లె మహేందర్, రేషన్ బియ్యం లబ్ధిదారులు, డీలర్ రాములు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**వరంగల్ వాయిస్, ఇల్లంతకుంట :** మండల కేంద్రానికి చెందిన ఇల్లందుల సదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి గంగారపు మహేష్ మృతుడు సదయ్య కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి 25 కిలోల బియ్యాన్ని అందజేసి తన ఉదాహరణ చాటుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి గంగారపు మహేష్ మాట్లాడుతూ ఇల్లంతకుంట గ్రామ ప్రజలకు ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే తన వంతుగా సాయం చేస్తానన్నారు. వారికి ఎల్లవేళలు అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.

## తేజస్విని రెడ్డికి సత్కారం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని మాందారిపేట గ్రామానికి చెందిన జిన్న తేజస్విని రెడ్డి గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 4వ ర్యాంక్ సాధించిన శుభ తరుణంలో శాయంపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి గా తేజస్విని రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట దొయిపడి శ్రీనివాసరావు, దొయిపడి చొక్కారావు, దొయిపడి రాజు ఉన్నారు.

## పోచమ్మ తల్లికి మొక్కుల చెల్లింపు



**వరంగల్ వాయిస్, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని మహిమ గలిగిన గ్రామ దేవత పోచమ్మ తల్లికి మండల కేంద్రానికి చెందిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన గౌడ్మూడవసారి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా రామాలయ అర్చకులు మునునూరు నరేష్ పోచమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోగులతో మర్యాదగా ప్రవర్తించాలి

### డీఎంహెచ్ఓ అప్పయ్య



**వరంగల్ వాయిస్, శాయంపేట:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య హెల్త్ సెంటర్‌లో త్వరలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో రానున్నాయని డీఎంహెచ్వో అప్పయ్య తెలిపారు. శాయంపేట పీహెచ్ సీ హెల్త్ సెంటర్లో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ క్లినిక్‌ను మంగళవారం జిల్లా వైద్య అధికారి అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కోసం వచ్చిన మహిళలతో మాట్లాడినప్పుడే, ప్రతీ మంగళవారం మహిళలు తమ ఆరోగ్య సమస్యలను వైద్యురాలితో పంచుకొని తగిన వైద్యం పొందాలని సూచించారు. ఈ రోజు 32 మంది మహిళలు పరీక్షించుకున్నారు. గత ఒక సంవత్సరంలో 2822 మంది మహిళలను పరీక్షించి, 35 మంది మహిళల రక్త నమూనాలను టీ-హబ్ హన్మకొండకు పంపినట్లు మండల వైద్యాధికారి సాయి కృష్ణ, అపర్ణ తెలిపారు. పీహెచ్ సీ సిబ్బంది పని తీరుపై అడిగి తెలుసుకున్న డీఎంహెచ్ఓ, ప్రతి పేషెంట్ తో మర్యాదగా ప్రవర్తించాలని, వేసవికాలంలో వడదెబ్బ నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలోనే 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులోకి రానున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ డాక్టర్లు, ఫారామెడికల్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, భారత రాష్ట్ర సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శాయంపేట కూడలి కేంద్రంలో వేల్పుల వీరస్వామి జ్ఞాపకార్థం శ్రీ దుర్గా గ్రానైట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వరంగల్ తూర్పు మాజీ శాసన సభ్యుడు నన్నపనేని నరేందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన శ్రీ దుర్గా గ్రానైట్స్ సంస్థ నిర్వాహకులను అభినందించారు. సామాజిక సేవలో భాగంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కానిస్టేబుల్‌కు సన్మానం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేట పోలీస్ స్టేషన్ లో గత 5 సంవత్సరాలుగా పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన కె. రంజిత్ కుమార్ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా శాయంపేట నుంచి బదిలీ కావడంతో మంగళవారం పరకాల రూరల్ సీ.ఐ. పి.రంజిత్ రావు, దామెర ఎస్సై కె.అశోక్, శాయంపేట పోలీసు సిబ్బంది ఆయన్ని ఘనంగా సన్మానించారు.

# ప్రధాని మోడీ ఫొటో లేని ఫ్లెక్సీలను తొలగిస్తాం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోలతో లేని ఫ్లెక్సీలను తొలగించాలనే నిర్ణయం తీసుకున్నట్లు బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ తెలిపారు. రేషన్ షాపుల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ప్రధాని మోడీ ఫొటో లేకపోతే, అవి తొలగించబడతాయని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీపై అహంకారం ప్రదర్శిస్తున్నా, గత ఐదు సంవత్సరాలుగా, రాబోయే నాలుగు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం అందిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ సేవలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఈ నిర్ణయం తీసుకున్న ప్రధాని, ప్రజలకు అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం త్వరలోనే వస్తుందని రంజిత్ కుమార్ పేర్కొన్నారు.

# హలో కురుమ.. చలో కలెక్టరేట్



**వరంగల్ వాయిస్, వరంగల్:** దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం కృషి చేద్దామని, వరంగల్ కురుమ పెళ్లి పందిరి కన్వీనర్ అన్న రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతిని అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నందున, వరంగల్ హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, ఈ జయంతిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భూమి, భుక్తి, ప్రజాస్వామ్య విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించిన ధీరుడు దొడ్డి కొమురయ్య, 20 సంవత్సరాల యువకుడిగా భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో ముందుండి పోరాడి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తొలి అమర వీరుడిగా నిలిచినట్లయింది. ఆయన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటారు.

# హెచ్ సీయూ భూముల జోలికొస్తే ప్రభుత్వ పతనం తప్పదు

## కేయూలో సీఎం దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, కేయూ:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్.సీ.యూ) భూములను పెట్టుబడిదారులకు కట్టబెట్టే ఆలోచనలను నిరసిస్తూ, విద్యార్థి సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హెచ్.సీ.యూ విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఒక పెద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా, ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి శవయాత్ర నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీసులతో విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రమైన వాగ్వాదం జరిగింది. విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వంపై తీవ్రంగా ఆరోపణలు చేశారు. "ప్రజా పాలన పేరుతో, రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను రియల్ ఎస్టేట్ పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెట్టే కుట్రను కొనసాగిస్తోందన్నారు. విద్యార్థుల భూములు తమకే దక్కాలని వేదనను వ్యక్తం చేస్తున్న వారిని అక్రమ అరెస్టులు చేసి, తీవ్రమైన లాఠీఛార్జీలను ఎదుర్కొల్పిస్తున్నారు" అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ, ఏఐఎస్ఎఫ్, బీఆర్ఎస్వీ, డీఎస్ఏ, ఎంఎస్ఎఫ్, యూఎస్ఎఫ్ఐ, బీఎస్ యూ, బీఎస్ఎఫ్ వంటి విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. వారు ప్రభుత్వ చర్యలకు నిరసనగా, "అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి, పోలీసులపై చర్యలు తీసుకోవాలి, విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని" డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో మొగిలి వెంకట్ రెడ్డి, భాష బోయిన సంతోష్, బి. నరసింహారావు, బైరపాక ప్రశాంత్, జెట్టి రాజేందర్, మాచర్ల శరత్ చంద్ర, సుమన్, మాలోత్ రాజేష్, కె. శ్రావణ్, గణేష్, మర్రి మహేష్, ఇ. సాయి కుమార్, అ. గణేష్, మచ్చ పవన్ కళ్యాణ్, శివ నాస్తిక్, గణేష్, యాదగిరి, వేల్పుల చరణ్, ప్రణీత్, వంశీకృష్ణ, వీరు, సూర్య కిరణ్, రంజిత్, దామోదర్, అఖిల్, రాజేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఘనత రేవంత్ సర్కారుదే

## ◆ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, గణపురం :** గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని సన్న బియ్యం ఇచ్చి పేదల కడుపు నింపుతున్న ఘనత రేవంత్ సర్కార్ కే దక్కిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో మధ్యాహ్నం మూడవ చౌక డిపోలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం ఇవ్వకుండా కేసీఆర్ పేదల కడుపు కొట్టాడని దొడ్డు బియ్యం స్కాం దారులను పెంచి ధనవంతులను చేశాడని ఆరోపించారు. రాష్ట్రంలోని ఐదు లక్షల నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకంతో స్వయం ఉపాధి కలగబోతుందన్నారు. ఆరు గ్యారంటీలను త్వరలో రేవంత్ సర్కార్ అమలు చేసి ప్రతిపక్షాల నోరును మూయించబోతుందని అన్నారు. సన్నబియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్, కాంగ్రెస్ నాయకులు కే శ్రీనివాస్, వి.నారాయణ, ఎం.శివశంకర్, పి.శంకర్, ఓ కృష్ణ, చోటే మియా, డి.దుర్గయ్య, డీలర్ ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆత్మగౌరవ పథకం సన్న బియ్యం



**వరంగల్ వాయిస్, డోర్నకల్:** పేద ప్రజలు కూడా పెద్దల మాదిరిగా సన్న బియ్యం తినాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని కాంగ్రెస్ మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు జగదీష్ నాయక్ తో కలిసి అర్హులైన నిరుపేదలకు బియ్యం పంపిణీ చేశారు. పీడీఎస్ బియ్యాన్ని కొందరు మిల్లర్లు, దళారులు అమ్మి పారేశారని, అందుకే పేద ప్రజలకు ప్రతి రోజు పండుగలాగే, వారి కడుపు నిండేలా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించిందన్నారు. గతంలో, 10 ఏళ్ల కాలంలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తాజాగా తమ ప్రభుత్వం 20 లక్షల మందికి రేషన్ కార్డులను ఇవ్వడానికి చర్యలు చేపట్టిందని వివరించారు. ఈ పథకం ద్వారా 3.10 కోట్ల మందికి సన్న బియ్యం అందించబడనున్నట్లు తెలిపారు. అలాగే, రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లను కూడా పంపిణీ చేయాలని ప్రస్తావించారు. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకంగా రూపొందించబడినదని, ఇది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకోడు గ్రామంలో మాజీ సర్పంచ్ రాయల వెంకట్ బాబు, మిట్టకోళ్ల నాగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఉయాలవాడలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో తాళ్లూరి హనుమంతరావు, తాళ్లూరి రామయ్య, పెద్దిని నరసింహారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు ప్రమీల, గ్రామ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామారావు పాల్గొన్నారు. డోర్నకల్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణవేణి, మల్లం అనిల్, బికసాని రామకృష్ణ, ఖాదర్ బాబా, మాద శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, నాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండించండి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని, ఖండిస్తూ హెచ్ సీయూ భూముల వేలం పాటను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హెచ్ సీయూ పిలుపు ఉండగా హనుమకొండ సుబేదారి పోలీసులు సీపీఎం జిల్లా కార్యదర్శి గాద ప్రభాకర్ రెడ్డిని, జిల్లా నాయకులను, జిల్లాలో కేయూ, పరకాల పోలీస్ స్టేషన్ పోలీసులు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి గాద ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు. పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని, ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది తీవ్ర అభ్యంతరకరం, అప్రజాస్వామికమని, దీనిని అందరూ ఖండించాలన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 ఫలితాల్లో సోనీ ప్రతిభ

## అభినందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** టీజీపీఎస్సీ ఇటీవల విడుదల చేసిన గ్రూప్–1 ఫలితాల్లో హనుమకొండ ట్రైలర్ స్ట్రీట్ కి చెందిన తోట సోని ప్రతిభ కనబరిచింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సోనీని మంగళవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సన్మానించి అభినందించారు. సో నిని ఆదర్శంగా తీసుకొని యువత చదువులో రాణించాలని ఎమ్మెల్యే నాయిని కోరారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోకసభ సభ్యుడు రాహూల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన, ఇంచార్జి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు ముఖ్య అతిథిగా హనుమకొండ కొడం కన్వెన్షన్ లో నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు మాట్లాడారు. కార్యక్రమంలో నియోజవర్గ పాక్స్ చైర్మన్లు, కార్పొరేటర్లు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

■ 8న ధర్నాను విజయవంతం చేయాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని అమ్మపురం గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. చత్తీస్‌గఢ్‌లో ఆదివాసీ హత్యలను అరికట్టాలని, నక్సలైట్లపై నకిలీ ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఏప్రిల్ 8న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్, ఇందిరా పార్క్ వద్ద ప్రజా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న మాట్లాడారు. "జల్, జంగల్, జమీన్ హమారా హై" అంటూ ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని, వారి పోరాటాన్ని అణిచివేయడానికి ప్రభుత్వం క్రూర మారణహోమం సాగిస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీలు నివసిస్తున్న అటవీ ప్రాంతాల్లో చట్టాలను ఉల్లంఘించి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలను ఆయన తప్పుబట్టారు. ఆదివాసీల సంపదపై కార్పొరేట్ సంస్థలు కన్నేసి, 83 రకాల ఖనిజ సంపదను దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసీలను ప్రభుత్వాలు నిర్బంధించి, ఎన్‌కౌంటర్ల పేరుతో హత్య చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఐదవ షెడ్యూల్ ప్రకారం ఆదివాసీల అనుమతి లేకుండా వారి హక్కులను కాలరాయడం రాజ్యాంగ ఉల్లంఘన అని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం పదివేల మంది సైన్యంతో గ్రామాలపై దాడులు నిర్వహిస్తూ, ఆదివాసీలను హతమారుస్తున్నాయని లింగన్న పేర్కొన్నారు. ఈ అన్యాయాన్ని వ్యతిరేకించి ప్రజాస్వామిక వాదులు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొనికె ఎల్లయ్య, సోమయ్య, నాగమ్మ, సోమక్క, దర్గయ్య, ఏసోబు, లక్ష్మీనారాయణ, ఉప్పలమ్మ, మంగమ్మ, ఉపేంద్ర, కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు ప్రశంసనీయం

## రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త, పూర్వ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుమూల గ్రామాల నుంచి ఇక్కడికి వచ్చే ప్రజలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఉపేందర్ గుప్తా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి ముందుకు రావడం ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కూరెళ్ల వేద కుమార్ గుప్తా, కొమ్మారెడ్డి రాజిరెడ్డి, సాయిరెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో సన్న బియ్యం సంబరం



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడంతో గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేశవ్యాప్తంగా తొలిసారిగా తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదల కోసం ఈ పథకాన్ని ప్రారంభించింది. మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు రేషన్ డీలర్ల సహాయంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇప్పటివరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రధానంగా దొడ్డు బియ్యం సరఫరా చేయబడుతూ వచ్చింది. అయితే, పేదలు, మధ్య తరగతి ప్రజలు దానికి పెద్దగా ఆసక్తి చూపించకపోవడం, పైగా అక్రమ మార్గాల్లో దారి మళ్లడం వంటి కారణాలతో రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం సిఫారసుల మేరకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ నిర్ణయం తీసుకుంది. ఈ చర్యతో ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు అడ్డుకట్ట వేయబడినట్లు కనిపిస్తోంది. ఇదే కాకుండా, వానకాలం సీజన్‌లో సన్న రకాల వరిధాన్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ.500 బోనస్‌ను రైతులకు అందిస్తోంది. ఈ చర్య ఫలితంగా రాష్ట్రంలో సన్న వరి సాగు విస్తృతంగా పెరిగింది. అదనంగా, మహిళా సంఘాలకు రైస్ మిల్లులు కేటాయించి, రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీని సమర్థంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండలంలోని పలు గ్రామాల్లో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. నర్సక్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ నేతృత్వంలో సన్న బియ్యం పంపిణీ చేపట్టారు. అలాగే, రాయపర్తి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి, గ్రామ అధ్యక్షులు మారం దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గాదె శంకరయ్య, రేషన్ డీలర్లు రమేష్, సర్వేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి రుణపడి ఉండాలి



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండలంలోని కమలాపూర్, శంభునిపల్లి, పంగిడిపల్లి గ్రామాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబుతో కలిసి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడు కోట్ల పై చిలుకు ప్రజలకు సన్న బియ్యం పొందుతున్న తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి రుణపడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, గుండపు చరణ్ పటేల్, డాక్టర్ మౌటం కుమారస్వామి, పోడేటి భిక్షపతి, మాట్ల రమేష్, తడుక శ్రీకాంత్, పుల్లూరి శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి, చెరుపల్లి రామచంద్రం, కెత్తే రవి, మాట్ల రవి, దూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనగాని శివకృష్ణ, ఆకినపల్లి భిక్షపతి, నిగ్గుల లింగయ్య, అనిల్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ), సామా జగన్ మోహన్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం హనుమకొండలోని బాలసముద్రం సామా జగన్మోహన్ స్మారక భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏబీవీపీ క్షేత్ర సంఘటన కార్యదర్శి చెరిగె శివకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థి పరిషత్ కేవలం ఆందోళన కార్యక్రమాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల శ్రేయస్సు కోసం నిర్మాణాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక సంస్థ అని తెలిపారు. విద్యార్థులకు జాతీయ భావాలను నింపుతూ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నడుం కట్టిన సంస్థ ఏబీవీపీ అని పేర్కొన్నారు. అలాగే, జాతీయ భావాలతో నిండి దేశ సేవ కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన సామా జగన్ మోహన్ గారి సేవలను కొనియాడారు. స్వతంత్రానంతరం జాతీయ జెండాకు అవమానం చేసిన సంఘ విద్రోహ శక్తులకు ఎదిరించి, ప్రాణత్యాగం చేసిన సామా మోహన్ రెడ్డి దేశభక్తి ప్రతి ఒక్క విద్యార్థికి ఆదర్శంగా నిలవాలన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును మెరుగుపర్చుకోవడం కోసం, సమాజ సేవలో పాలుపంచుకోవడం కోసం ఇలాంటి ఉచిత శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగకరమని చెరిగె శివకుమార్ వివరించారు. ఈ తరగతులను సద్వినియోగం చేసుకుని, విద్యార్థులు అత్యుత్తమ కళాశాలల్లో చేరి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర కార్యదర్శి అంబాల కిరణ్, వరంగల్ విభాగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుంట హర్షవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుగు శ్యామ్, ప్రాంత కార్య సమితి సభ్యులు ఆరెపల్లి సుజిత్, కొత్తపల్లి సుధాకర్, నగర కార్యదర్శి తాళ్లపెల్లి అరుణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రవణ్ కుమార్, జోనల్ ఇన్‌చార్జిలు హరిచరణ్, శ్రీకాంత్, రోహిత్, రాహుల్, రేవంత్, ప్రవిజ్ఞాన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వాలీబాల్ టోర్నీ ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జ్ఞాపకార్థం జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ విలాస్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు హాజరయ్యారు. ఈ టోర్నమెంట్ లో జిల్లా నలుమూలల నుంచి 40 టీంలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అగోతు సుగుణ, మంథని డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మలహార్ మండల అధ్యక్షులు బడితల రాజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, మహిళా అధ్యక్షురాలు బందెల సత్తమ్మ, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కా అశోక్, బ్లాక్ మైనార్టీ అధ్యక్షులు అశ్రర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇజ్జజ్, మాజీ కాళేశ్వరం దేవస్థానం ఛైర్మన్ వామన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య, కాటారం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** జిల్లా కేంద్రానికి సమీపంలోని భజన తండాలో టి. పార్థసారథి (42) అనే వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. మృతుడు దంతాలపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో హెల్త్ సూపర్వైజర్గా పనిచేస్తున్నాడు. అతని స్వస్థలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లగా గుర్తించారు. పార్థసారథి భార్య, పిల్లలతో భద్రాచలంలో నివసిస్తున్నాడు. గత శుక్రవారం సాయంత్రం భద్రాచలం వెళ్లి, సోమవారం సాయంత్రం తన డ్యూటీ కోసం దంతాలపల్లి బయలుదేరాడు. కిరాయికి ఉంటున్న ఇంటి యజమానికి ఫోన్ చేసి గేటు మూయవద్దని తెలిపాడు. మంగళవారం ఉదయం స్థానికులు హత్య జరిగిన విషయాన్ని గమనించి 100 నంబర్కు కాల్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్తో ఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి సిబ్బందికి కీలక సూచనలు ఇచ్చారు. మృతుడి సోదరి సంఘటనా స్థలానికి చేరుకొని విలపించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఇదివరకూ మృతుడిపై దాడి జరిగినట్లు తెలుస్తోంది. మా వదినకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని, ఆమె హత్యకు కుట్రపన్ని ఉండవచ్చని మృతుడి సోదరి ఆరోపించింది. సోమవారం రాత్రి పార్థసారథి ఎక్కడ ఉన్నాడు? ఏం జరిగింది? అనే విషయాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# హెచ్సీయూ భూముల జోలికొస్తే ఖబడ్దార్.!

### ఎఐఎఫ్డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున



**వరంగల్ వాయిస్, వరంగల్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలానికి వ్యతిరేకంగా ఆదివారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. జేసీబీని అడ్డుకుంటూ భూముల వేలాన్ని ఆపాలని ప్రయత్నించిన విద్యార్థులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేయడం హేయమైన చర్యగా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (AIFDS) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గడ్డం నాగార్జున తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేలం వేయాలని ప్రయత్నిస్తోంది. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం భూములను విక్రయించాలని చూస్తున్న ప్రభుత్వానికి, యూనివర్సిటీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టే హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, విద్యాసంస్థల భూములను లూటీ చేయాలని చూస్తే భవిష్యత్తులో విద్యార్థుల పరిశోధనలకు, ప్రయోగశాలలకు అవసరమైన స్థలాలు లేకుండా పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు భూములను రక్షించేందుకు న్యాయబద్ధంగా పోరాటం చేస్తుంటే, వారి గొంతును నొక్కేందుకు అక్రమ అరెస్టులకు పాల్పడటం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. కేసీఆర్ పాలనను తలపించేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేసే చర్యలు మానుకోవాలని గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి పోలీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, భూముల విక్రయాన్ని తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# చలివేంద్రం ప్రారంభం



**వరంగల్ వాయిస్, పరకాల:** పట్టణంలోని శ్రీ గందె సీతారాములు, కంపెనీ యజమాని గందె సత్యానందం ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, వేసవికాలంలో మండుటెండలో బాటసారులకు, వివిధ గ్రామాల నుంచి పరకాలకు పనుల నిమిత్తం వచ్చే రైతు సోదరులకు దాహార్తిని తీరుస్తూ, తన వంతు సహాయంగా ఉచిత చలివేంద్రాన్ని ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ చలివేంద్రాన్ని నిర్వహిస్తూ, బాటసారులకు చల్లని నీటిని అందజేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా, పరకాల పరిసర గ్రామ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, శిరీష దంపతులు పాల్గొని మాట్లాడుతూ, ప్రజా సేవా దృక్పథంతో తమ కుటుంబం తరఫున ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు.

# పేదల ఆకలి తీర్చడానికే సన్న బియ్యం పంపిణీ

### ◆ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** నాంచారి మడూరు గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రజలకు అందించేందుకు, తొర్రూరు మండలంలోని ఈ గ్రామంలో స్వయంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు ఉద్దేశించబడ్డాయి. ఉచిత సన్న బియ్యం పథకంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది" అని చెప్పారు. రైతుల కష్టానికి గౌరవం ఇవ్వడం, అలాగే పేదలకు పోషకాహారం అందించడం ఈ పథకంలో ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. అదనంగా, "ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేస్తాను. ఈ పథకాన్ని సజావుగా అమలు చేయడానికి అధికారులు కృషి చేయాలని సూచిస్తాను. బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలు సహించబడవు. ప్రజల సహకారం అవసరం" అని ఆమె అన్నారు. క్రిమినల్ దర్యాప్తు అధికారులు, ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, నాయకులు సోమ రాజశేఖర్, విజయ్ పాల్ రెడ్డి, అభిరామ్ నాయక్, డీకొండ మధు, పనీకర ఉపేంద్ర వెంకన్న, రమేష్ ఇతరులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 8న ధర్నాను జయప్రదం చేయాలి



### ■ గోడ పత్రికలు ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, నర్సంపేట:** సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, ఆపరేషన్ కగార్కు వ్యతిరేకంగా ఏప్రిల్ 8న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ప్రజా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ, వరంగల్ రోడ్డు అమర వీరుల స్థూపం వద్ద గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దయాకర్, ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ, చత్తీస్గఢ్ రాష్ట్రంలో ఆదివాసులపై జరుగుతున్న హింస, దౌర్జన్యాలను ఖండించారు. ఎన్కౌంటర్ల పేరిట జరుగుతున్న హత్యలను నిరసిస్తూ, అన్ని వర్గాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో సహజసిద్ధంగా ఏర్పడిన ప్రకృతి సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు, అవసరమైతే ఆదివాసులను బలవంతంగా ఖాళీ చేయించేందుకు కుట్రలు పన్నుతోందని వారు విమర్శించారు.భారత రాజ్యాంగం ఆదివాసులకు ఇచ్చిన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని, తక్షణమే ఆపరేషన్ కగార్ను నిలిపివేయాలని, అడవి ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న సైనిక బేస్ క్యాంపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 8న జరిగే ప్రజా ధర్నాకు మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ప్రజాస్వామిక వాదులు, అన్ని వర్గాల ప్రజలు హాజరై ఎన్డీఏ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, బోగి సారంగపాణి, నాయకులు సాంబయ్య, విరస్వామి, కొమురయ్య, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, రంజిత్, అశోక్, క్రాంతి కుమార్, పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పులక్క బొక్కూరి సౌందర్య, పీడీఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతలు చందు, ఆర్ మదనన్న, కె. రాజేశ్వరి, ఈ.లింగయ్య, నాగరాజు, కొమరమ్మ, రజిత, లక్ష్మి, ఈ. ప్రకాశ్, రేశ్వంత్, తుపాక రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తున్నాం




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట పీడీఎస్ యూ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు, జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు మాట్లాడుతూ, "ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏడో గ్యారంటీగా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడతామని చెప్పింది. కానీ ప్రస్తుత ప్రభుత్వ పరిస్థితి ప్రజాస్వామ్యాన్ని కూలగొట్టేలా మారిందన్నారు. భారతదేశంలో ప్రఖ్యాతిగా గుర్తింపుపొందిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా తీసుకోవడాన్ని పీ.డీ.ఎస్.యూ తీవ్రంగా ఖండిస్తోంది. విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం విద్యార్థులకు సరైన వసతులు, పరిశోధన కేంద్రాల కోసం ఉపయోగించాల్సిన యూనివర్సిటీ 400 ఎకరాల భూములను, రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల పేరుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమన్న పేరిట బడా కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి ప్రయత్నిస్తోంది. దీనివలన భవిష్యత్తులో విద్యార్థులకు తిరిగి పీకలేని అన్యాయం జరుగుతుందన్నారు. తదుపరి వారు, "ప్రభుత్వం నియంత్రణ, అహంకార ధోరణితో, యూనివర్సిటీ భూములపై పోలీసుల సహాయంతో జేసీబీలను తీసుకువచ్చి పనులు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శాంతియుతంగా 'మా భూములు మాకు కావాలి' అంటూ ఆందోళన నిర్వహిస్తుంటే, పోలీసులు అతి ఉత్సాహంతో లాఠీచార్జి చేశారు. హాస్టల్ గదిలో అక్రమంగా ప్రవేశించి విద్యార్థినీ, విద్యార్థులతో దుర్భాషలు మాట్లాడుతూ, వారి పట్ల పాషవికంగా ప్రవర్తించారు. విద్యార్థులను అరెస్టు చేసి, నిర్బంధించడం అనేది తీవ్రంగా ఖండించదగిన చర్య"అని పేర్కొన్నారు. లాఠీచార్జి చేసిన పోలీసులుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పీడీఎస్ యూ డిమాండ్ చేస్తోంది. లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహించనున్నట్లు హెచ్చరించారు" అని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్, ఆసిఫ్, ప్రణయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

మంగళవారం, ఏప్రిల్ 01, 2025



పేదరికంలో పుట్టి ఒక లక్ష్యంతో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రభుత్వ అధికారులను చాలా మందిని చూస్తుంటాం. అలాగే వారసత్వంగా పరిచయమై కొంతమంది పేరు తెచ్చుకుంటే.. మరికొంతమంది తమ ప్రతిభతో మెరుస్తారు. అలాంటి వారిలో యువ ఐఏఎస్ అధికారి టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ **కర్నాటి వరుణ్ రెడ్డి** ఒకరు. యుక్త వయసులోనే సివిల్ సర్వెంట్ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి ప్రజలకు మెరుగైన, శక్తివంతమైన పాలన అందిస్తున్నారు. ఎంతో ఆకర్షణీయంగా కనిపించే వరుణ్ రెడ్డి ఉద్యోగ పరంగా పనికే మొదటి ప్రాధాన్యతను ఇస్తారు. పరిపాలన పరంగా శీఘ్రగతిన నిర్ణయాలు తీసుకుంటూ ప్రబల శక్తిగా ఎదిగారు.

గడ్డం కేశవమూర్తి






# ప్రబల శక్తి.. కర్నాటి వరుణ్ రెడ్డి

- పనికే మొదటి ప్రాధాన్యం
- మెరుగైన విద్యుత్ సరఫరానే లక్ష్యం
- లక్ష్యాల సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు
- సేవలకు గుర్తింపుగా వరించిన అవార్డులు











ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తూ, సత్వర అభివృద్ధిని సాధిస్తున్నారు. ఎన్పీడీసీఎల్ లో పేపర్ లెస్ వర్క్.. అవినీతి రహిత వ్యవస్థను ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరాకు నిబద్ధతతో కృషి చేస్తున్నారు. అలాగే విద్యుత్ సంస్థ బాగోగులపై అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిలో ఆలోచనలు పంచుతూ, అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా సురక్షితమైన, నిరంతరమైన, నాణ్యమైన విద్యుత్ ను వినియోగదారులందరికీ సరసమైన ధరతో అందిస్తున్నారు. యంగ్ అండ్ డైనమిక్ అధికారి వరుణ్ రెడ్డి ఏ జిల్లాలో పని చేసినా తన మార్కును ప్రదర్శిస్తున్నారు. 2023 డిసెంబర్ 15న ఆయన టీజీఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆ సంస్థ కార్పొరేట్ లక్ష్యాలను సాధించడానికి వరుణ్ రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు.

## కుటుంబ నేపథ్యం..

1993 మే 11న నాటి ఉమ్మడి నల్గొండ .. నేటి సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు గ్రామంలో కర్నాటి నాగమణి, జనార్ధన్ రెడ్డి దంపతులకు వరుణ్ రెడ్డి జన్మించారు. వీరిది విద్యావంతుల కుటుంబం. తండ్రి ఆఫ్తాల్మిక్ వైద్యుడు కాగా, తల్లి వ్యవసాయ శాఖ సాయిల్ టెస్టింగ్ విభాగంలో అడిషనల్ డైరెక్టర్ గా మిర్యాలగూడలో పనిచేస్తున్నారు. తమ్ముడు డాక్టర్ పృథ్వీ రెడ్డి వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ,మైసూర్ లో ఎండీ (జనరల్) పూర్తి చేశారు. ట్రావెలింగ్, బుక్ రీడింగ్ అంటే ఎంతో ఇష్టపడే వరుణ్ రెడ్డికి క్రికెట్, లాన్ టెన్నిస్, బాస్కెట్ బాల్ ఆటల్లో మంచి ప్రావీణ్యం ఉంది. 2021 నవంబర్ 29న సహచర ఐఏఎస్ అధికారిని చాహత్ బాజ్ పాయ్ ని వివాహం చేసుకున్నారు. ఆమె ప్రస్తుతం కరీంనగర్ జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా పనిచేస్తున్నారు. వీరికి కుమార్తె మనస్వి ఉన్నారు.

## విద్యాభ్యాసం..

కర్నాటి వరుణ్ రెడ్డి ప్రాథమిక విద్య మిర్యాలగూడలో కొనసాగింది. గుడివాడలోని గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్లో పదో తరగతి పూర్తి చేశారు. విజయవాడ గూడవల్లిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. జేఈఈ ఎంట్రెన్స్ రాసి జాతీయస్థాయిలో 29వ ర్యాంక్ సాధించారు. ముంబాయి ఐఐటీలో చేరి 2013 లో కంప్యూటర్ సైన్స్ లో బీటెక్ పూర్తి చేశారు. తర్వాత బీఎంసీ సాఫ్ట్ వేర్ ద్వారా అభివృద్ధి చేసిన అల్గోరిథం పై క్లౌడ్ కంప్యూటింగ్ లో పరిశోధన చేసి ఆయన పేటెంట్ పొందారు.

## నెరవేరిన కల..

విద్యార్థి దశ నుంచే సివిల్స్ పోటీ పరీక్షలపై మక్కువ కలిగిన వరుణ్ రెడ్డి 2017లో జాతీయస్థాయిలో 166 వ ర్యాంకు పొంది ఐఆర్ఎస్ సాధించారు. సంతృప్తి చెందని ఆయన ..ఎలాగైనా ఐఏఎస్ సాధించాలనే కసితో లాంగ్ లీవ్ పెట్టి కష్టపడి చదివారు. 2019లో జరిగిన యూపీఎస్సీ పోటీ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో ఏడవ ర్యాంకు సాధించి తాను కోరుకున్న ఐఏఎస్ సాధించడమే గాక సొంత రాష్ట్రమైన తెలంగాణ క్యాడర్ కు అలాట్ అయ్యారు. జీవితంలో సివిల్స్ సాధించాలన్న పట్టుదల, కృషి వెనుక వారి కుటుంబం, స్నేహితుల సహకారం మరువలేనిది. ఆయన సక్సెస్ కు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంది.

## ఉద్యోగ ప్రస్థానం..

2019 ఆగస్టు 24న సివిల్ సర్వెంట్ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన కర్నాటి వరుణ్ రెడ్డి ముస్సోరి, హైదరాబాద్ , ఆ తరువాత ఖమ్మం జిల్లాలో క్షేత్రస్థాయిలో శిక్షణ పొందారు. అనంతరం 2021 జూన్ నుంచి 2022 జూన్ వరకు కుమురం భీమ్ అసిఫాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ గా పనిచేశారు. తృణ ధాన్యాలు, న్యూట్రి గార్డెన్ లను ప్రోత్సహిస్తూ, వృత్తాకార ఆర్థిక నమూనాను స్వీకరించడం ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు 'మిషన్ సంపూర్ణ ప్రాజెక్ట్ 'అమలు చేశారు. అలాగే సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల సహకారంతో అనేక జీవనోపాధి కార్యక్రమాలను మహిళల కోసం చేపట్టారు. జూన్ 2022 నుంచి జూలై 2023 వరకు ఉట్నూర్ లోని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఐటీడీఏ) లో ప్రాజెక్ట్ ఆఫీసర్ గా సేవలందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాల గిరిజనుల అభివృద్ధికి దోహదపడేలా కార్యక్రమాలు అమలు చేశారు. 37 వేల మంది గిరిజనులకు ఆర్ఓఆర్ పట్టాలు పంపిణీ చేశారు. గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల పిల్లల కోసం'అక్షర జ్యోతి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజన సంస్కృతి గుస్సాడీ, డోగ్రా, గోండి పెయింటింగ్స్ ను ప్రోత్సహించడంతో పాటు టస్సర్ సిల్క్ వంటి సంప్రదాయ వృత్తులకు మద్దతిచ్చారు. దేశంలో మొట్టమొదటి సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్ మహిళల థియేటర్, వైల్డ్ హనీ ప్రాసెసింగ్ యూనిట్, వినోద బోటింగ్‌ను వరుణ్ రెడ్డి ప్రారంభించారు. అయితే సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్ మహిళల థియేటర్ ను ప్రముఖ సినీ దర్శకుడు ఎస్.ఎస్ రాజమౌళి సందర్శించి అభినందించారు. గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయం వైవిధ్యీకరణ, యాంత్రీకరణ, ఎఫ్ పీఓల ఏర్పాటుకు ఆయన తోడ్పాటును అందించారు. తర్వాత 2023 ఫిబ్రవరిలో నిర్మల్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వరుణ్ రెడ్డి ..రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ , పాఠశాలల్లో బయోగ్యాస్ ప్రాజెక్ట్ వంటి అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారు. పెంబిలోని ఆస్పిరేషనల్ బ్లాక్‌లో డెయిరీ మినరల్ మిక్చర్, గిరిజన ఎంఎస్ఎమ్ఈ యూనిట్, మహువా సీడ్ ఆయిల్ యూనిట్ తో పాటు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారు.

## టీజీఎన్పీడీసీఎల్ లో వినూత్న సేవలు..

నిరంతర విద్యుత్ సరఫరాకు కర్నాటి వరుణ్ రెడ్డి కృషి చేస్తున్నారు. డిమాండ్ ఎంతైనా సరఫరా చేసేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేశారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు 19 ఫీచర్లతో టీజీ ఎన్పీడీసీఎల్ యాప్ అందుబాటులోకి తెచ్చారు. విద్యుత్ సమాచారంతో పాటు సమస్యలను ఈ యాప్ ద్వారా పరిష్కరించే సౌకర్యాన్ని ఆయన కల్పించారు. అదేవిధంగా వినియోగదారులు తమ సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు 1912 టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులోకి తెచ్చారు. వినియోగదారుల సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరిస్తున్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్న ఆయన సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లను మార్చడం, లో వోల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపు, నూతన సర్వీసుల మంజూరు తదితర సమస్యలను వరుణ్ రెడ్డి వెంటనే పరిష్కరిస్తున్నారు. ముఖ్యంగా వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు.

## వరించిన అవార్డులు..

విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడం, మెరుగైన విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలను తగ్గించడం, అలాగే సోలార్ ఎనర్జీ ప్రోత్సాహానికి గాను నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీజీఎన్పీడీసీఎల్ )కి నాలుగు ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఇప్పాయి) అవార్డులు లభించాయి. టీజీఎన్పీడీసీఎల్ హౌ టు స్టాండింగ్ అచీవ్‌మెంట్, బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, డిస్ట్రిబ్యూటెడ్ సోలార్ జనరేషన్, 2/1 ఎంవీఏఆర్ కెపాసిటర్ బ్యాంక్ అండ్ 600 కేవీఏఆర్ లైన్ కెపాసిటర్ల ఏర్పాటులో విశేష కృషి చేసి అవార్డులను దక్కించుకుంది. అదేవిధంగా,ఐఆర్డీఏ అండ్ జీపీఆర్ఎష్ ఎనేబుల్డ్ ఇంటిగ్రేటెడ్ స్పాట్ బిల్లింగ్ విభాగంలో కూడా టీజీఎన్పీడీసీఎల్ కి పురస్కారం లభించింది. ముఖ్యంగా కన్జ్యూమర్ సర్వీసింగ్ రేటింగ్ ఆఫ్ డిస్కమ్స్ లో తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థకు జాతీయస్థాయిలో ఏ రేటింగ్ తో ఐదవ ర్యాంకు లభించింది. విద్యుత్ వినియోగదారులకు అందిస్తున్న మెరుగైన సేవల్లో భాగంగా త్వరితగతిన సర్వీసుల మంజూరు, మీటరింగ్, బిల్లింగ్ ప్రక్రియ వేగవంతం, ఫిర్యాదుల పరిష్కారంలో జవాబుదారీతనం, కార్యాచరణలో ముందుండటం ద్వారా ఈ ర్యాంక్ వచ్చింది. అలాగే ,విద్యుత్ సంస్థలో విశిష్ట సేవలు అందించినందుకు గాను 2025 జనవరి 26న రాష్ట్ర గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును అందుకున్నారు. గతంలో అసిఫాబాద్, నిర్మల్ జిల్లాలో పనిచేసిన సందర్భంలో కూడా వరుణ్ రెడ్డి పలు అవార్డులు పొందారు. 2022లో నాటి కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో అసిఫాబాద్ అదనపు కలెక్టర్ గా పనిచేసిన సమయంలో జిల్లా కు పిఎం ఎక్స్ లెన్స్ అవార్డు లభించింది . 2023లో నిర్మల్ జిల్లా కలెక్టర్ గా ఒక్కరోజులో అత్యధిక ఎఫ్ పీ ఓ, పొతికి వనం పనులు పూర్తి చేసినందుకు లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ను అందుకున్నారు.ఐదేళ్ల సర్వీసులోనే అనేక అవార్డులను సొంతం చేసుకున్న కర్నాటి వరుణ్ రెడ్డి మరింత రెట్టింపు ఉత్సాహంతో.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నారు.



# సార్.. మా గోస తీర్చండి

- లేదంటే చావే శరణ్యం
- ఇసుక పాలసీతో ఇబ్బందులు పడుతున్నాం
- రోడ్డెక్కిన బాధిత కుటుంబాలు

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** ఆకేరు వాగునే ఉపాధి మార్గంగా ఎన్నుకొని జీవనం సాగిస్తున్న ఇల్లంద, కొత్తపల్లి, ల్యాబర్తి, కట్యాల, వర్ధన్నపేట, కడారిగూడెం, నల్లబెల్లి గ్రామాలకు చెందిన ఇసుక బాధితులు మంగళవారం రోడ్డెక్కి నిరసన చేపట్టారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో సన్న బియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరవుతున్నాడని తెలుసుకున్న బాధితులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడడం ముగింపు దశకు చేరుకోగానే ఒక్కఒక్కరిగా ఇసుక నడిపించాలి, ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ పలువురు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఆకేరు వాగులో ఇసుక తీయడంవల్ల స్థానికంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతుంటుందంటూ పేర్కొన్నారు. అయినప్పటికీ ఇసుకపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి సమస్యను రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా స్థానికంగా ఏదైనా ఇండస్ట్రీ ఏర్పాటుకు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే ఇండస్ట్రీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, అప్పటివరకు తొందరపడి ఏ నిర్ణయం తీసుకోవద్దని సూచించారు. అయినప్పటికీ బాధిత కుటుంబాలు ఏ మాత్రం తగ్గకుండా గత రెండు నెలలుగా వ్యాపారం సాగక అనేక ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇవేమీ పట్టించుకోకుండా ఎమ్మెల్యే అక్కడినుంచి వెళ్లిపోయారు. దీంతో మా బాధను చెప్పుకొనేందుకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వద్దకు వస్తే కనీసం మాతో మాట్లాడకుండా వెళ్లిపోయారంటూ ఆరోపిస్తూ రోడ్డుపై ధర్నాకు దిగారు. దయతో లోకల్ ఇసుకను గతంలో మాదిరిగా యథావిధిగా నడిపించాలని కోరారు. లేకుంటే అనేక మందికి బతుకుదెరువు కష్టంగా మారి చావే శరణ్యం అవుతుందని హెచ్చరించారు. గ్రామాల్లో జీవన భృతి లేదని, లక్షలు పెట్టి ట్రాక్టర్ ఇతర వాహనాలను తీసుకుంటే కనీసం ఫైనాన్స్ కట్టలేని పరిస్థితి నెలకొందని పేదోడు నమ్ముకున్న ప్రభుత్వం మాపై కనికరం చూపి మమ్మల్ని వలస వెళ్లి బ్రతికేల కాకుండా స్థానికంగా జీవించేలా చెయ్యాలని వేడుకున్నారు.

### పోలీసుల రంగ ప్రవేశం..

రోడ్డుపై బైఠాయించిన బాధితులతో పోలీసులు చర్చలుజరిపారు. పెట్రోల్ బాటిల్ తో వచ్చిన వ్యక్తి నుంచి బాటిల్ లాక్కున్నారు. పొట్టకూటికోసం నిత్యం ట్రాక్టర్ పట్టుకొని నలుగురు వర్కర్స్ తో పని అంటూ వెళ్లేవారికి ఎలాంటి పనులు లేకపోవడంతో అరిగోసపడుతున్నారని, రోడ్లపై తిరుగుతూ అయోమయంలో బతుకుతున్నారని రోడ్డుపై బైఠాయించిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, ఎస్సైలు చందర్, రాజుల సిబ్బంది పాల్గొంది. బాధితులకు సర్దిచెప్పి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.




# ఏప్రిల్ ఫస్ట్ వచ్చిందంటే చాలు..

**ఆ చిన్నప్పటి మధుర జ్ఞాపకాలు ఎన్నో గుర్తుకు వస్తుంటాయి!**
**నాకైతే.. స్టేషన్ ఘన్ పూర్ నా చిన్ననాటి ఆనందాలకు**
**గొప్ప చిరునామా! నా బాల్య స్నేహితులు**
**నాకు భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం !**
ఇగ..
చిన్నప్పుడు అయితే ఏప్రిల్ ఫస్ట్ వచ్చిందంటే..
ఒక సంబురమా!
పొద్దున లేవగానే ఇంట్లో వాళ్లను, చుట్టుపక్కల వాళ్ళను,
ఫ్రెండ్స్ ని..
నీ షర్టు చినిగిందనో, మరకపడిందనో, ఏదో విధంగా ఆటపట్టించి
'ఏప్రిల్ ఫూల్'.. అనే వాళ్ళం!
ఇగ బడికి పోయినంక..
మామూలుగా అట పట్టించే వాళ్ళం కాదు మన దోస్తులందరినీ..
డ్రెస్ మీద పెన్ గీతలు పడ్డాయని, నోట్ బుక్స్ చిని గాయని,
రకరకాలుగా.. డ్రెస్ వెనకాల కాకి రెట్ట వేసిందని, అబ్బబ్బ..
ఎన్నో రకాలుగా.. ఏప్రిల్ ఫూల్.. అని అనడానికి..
ఎన్ని అబద్ధాలు ఆడే వాళ్ళమో!
వాళ్లను ఏప్రిల్ ఫూల్ చేసినా.. వాళ్లు మనల్ని ఏప్రిల్ ఫూల్ చేసినా..
ఆ చిన్నప్పటి ఆనందమే వేరప్పా!
ఆ దోస్తులతోని ఎగరడాలు దుంకడాలు... ఆ ఆటపాటలు..
మన చిన్నప్పటి ఆనందాలు..
ఈ రోజు మన పిల్లలకు ఆటపాటలు... అన్నీ కరవే..
ఇప్పుడు ఉన్నదల్లా అరచేతిలో వైకుంఠం..
సొల్లు కబుర్ల.... సెల్లులో బంధించిన.. సెల్లు ఫోను!
ఇకనైనా పిల్లలు మారండ్రా... సెల్ ఫోన్ల ఆటలువదిలి..
నిజమైన ఆటలు ఆడండి..
ఏప్రిల్ ఫస్ట్ రోజు.. మీ ఫ్రెండ్స్ ని..ఫూల్స్ ని చేయండి..
మన చుట్టూ ఉన్న వాతావరణం కూల్ గా చేయడానికి..
ఇంటికొక మొక్కను నాటండి...
మన పర్యావరణాన్ని చక్కగా పరిరక్షించుకుందాం..
మనందరం ఆరోగ్యంగా ఉందాం...

**మీ.. తిరునగరి పద్మ ,**
**SA తెలుగు,హనుమకొండ**



# కష్టంతో కాదు.. ఇష్టంతో చదవాలి

### పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కష్టంతో కాదు ఇష్టంతో చదివితే విజయం సాధ్యం అని రాష్ట్ర పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ అన్నారు. గ్రూప్-1 ఫలితాల్లో వరంగల్ జిల్లా ఏకశిల నగర్ కు చెందిన కుడికాల వెంకటేశ్వర్లు-ఛాయదేవి దంపతుల చిన్న కూతురు కుమారి కుడికాల భవ్య రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పద్మశాలి ఆఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెకు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు ధర్మపురి రాజగోవింద్, మాటేటి అశోక్, జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, కార్యదర్శి పాము శ్రీనివాస్, వడ్నాల నరేందర్, వైద్యం రాజగోపాల్, మేరుగు సుభాష్, మాటేటి సంతోష్, బైరి శ్యామ్, బాసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీ ఆకస్మిక తనిఖీ

- పలు పోలీస్ స్టేషన్ల సందర్శన
- ఉద్యోగుల పని తీరుపై ఆరా



**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం హనుమకొండ డివిజన్ పరిధిలోని సుబేదారి, హనుమకొండ, కెయూసీ పోలీస్ స్టేషన్లతో పాటు హనుమకొండ ట్రాఫిక్, సుబేదారి మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా హనుమకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయి..స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు ఉన్నాయి.. సెక్టార్ వారిగా ఎస్సైలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్సైని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాలు కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలన్నారు. ట్రై సిటీ పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలన్నారు. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం నగరంలో నిరంతంరం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట్ హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్ స్పెక్టర్లు సతీష్, సత్యనారయణ, రవికుమార్, సీతారెడ్డి, సువర్ణతో పాటు స్టేషన్ ఎస్సైలు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com